# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 230 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 27 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608




# ఉగ్రవాదానికి భారత్ బదులిస్తుంది

### సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ, నవంబర్ 26 (ప్రభాత ఉదయం):** భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళు గడిచింది. దీనిని పురస్కరించుకుని ఢిల్లీలోని సుప్రీంకోర్టులో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ప్రధాని మోదీతో పాటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా పాల్గొన్నారు. రాజ్యాంగమే మనకు మార్గదర్శి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళయింది. భారత రాజ్యాంగం కాల పరీక్షకు నిలిచింది. రాజ్యాంగం అంటే కేవలం పత్రం కాదు.. ప్రజాస్వామ్య దీపిక. రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాతలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నా అంటూ మోదీ మాట్లాడారు. దేశంలో అన్ని చోట్లా రాజ్యాంగమే అమలు అవుతుందని గట్టిగా చెప్పారు. జమ్మూ-కాశ్మీర్‌లో ఇప్పుడు రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చింది. ఇప్పుడు అక్కడ ఉగ్రవాదానికి ధీటుగా బదులిస్తామని మోదీ హెచ్చరించారు. అన్నింటికన్నా, అందరికన్నా దేశమే ముందు అన్న భావనను రాజ్యాంగం సజీవంగా ఉంచుతుంది అని మోదీ అన్నారు. ముంబయి మారణ హోమం దుర్ఘటన ఇదే రోజు జరిగింది.. ఆ విషాద ఘటనలో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తున్నా అని అన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం

# కుల గణన

### కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం
### రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం
### ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్





**న్యూఢిల్లీ, నవంబర్ 26 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954

..మిగతా 2లో



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా

# బీఆర్ఎస్ విజయం ఖాయం

### రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు
### కేసీఆర్‌ను తిట్టటమే రేవంత్ ఎజెండా
### దీక్షాదివస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్

**సిరిసిల్ల, నవంబర్ 26 (ప్రభాత ఉదయం):** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని, ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమన్నారు. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని,దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగింద ని, బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్ల ను కలిశానని వీల్కెనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు

..మిగతా 2లో

## కేంద్రమంత్రులను కలిసిన సీఎం బృందం

### రక్షణ భూములు రాష్ట్రానికి ఇవ్వాలని రాజ్‌నాథ్‌సింగ్‌కి రేవంత్ విజ్ఞప్తి
### విమానాశ్రయాల ఏర్పాటుపై రామ్మోహన్ నాయుడుని కోరిన రేవంత్



**న్యూఢిల్లీ, నవంబర్ 26 (ప్రభాత ఉదయం):** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమర్‌రెడ్డి ఎంపీలతో

..మిగతా 2లో



# రాజ్యాంగంతో సామాజిక న్యాయం

### ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, నవంబర్ 26 (ప్రభాత ఉదయం):** భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 75 ఏళ్ల సంస్మరణ పోస్టేజ్ స్టాంప్‌ను, ఓ నాణాన్ని రిలీజ్ చేశారు. ఉభయ సభలను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆమె ప్రసంగించారు. గత కొన్నేళ్ల నుంచి సమాజంలో అన్ని రంగాల కోసం, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం గురించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆమె చెప్పారు. పేదలకు ఇండ్లు లభిస్తున్నాయని, దేశంలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పన జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం అని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లాంటి లక్ష్యాలను అందుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది వెల్లడించారు. గత కొన్నాళ్లుగా అనేక కీలకమైన మార్పులు జరిగాయని, జీఎస్టీతో పాటు భారతీయ న్యాయ సంహిత అమలు జరిగినట్లు చెప్పారు. వెనుకబడిన తరగతుల ప్రజల కోసం కూడా ప్రభుత్వం అసాధారణ రీతిలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆరోగ్యం, ఇండ్లు, ఆహారానికి చెందిన భద్రత పేద ప్రజలకు దక్కినట్లు ఆమె వెల్లడించారు. మైథిలీ, సంస్కృత భాషల్లో కూడా రాజ్యాంగాన్ని ఆమె ఆవిష్కరించారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశం



**హైదరాబాద్ నవంబర్ 26 (ప్రభాత ఉదయం):** రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కోమటి రెడ్డి

..మిగతా 2లో

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ విజయం ఖాయం

మొదటి పేజీ తరువాయి...

సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని, అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని, ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదనన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నా రన్నారు. హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాలని అంటున్నాడని తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారన్నారు. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేముల వాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమ న్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నార న్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడ్కైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ లేనప్పుడే మనకు తెలుస్తుందన్నారు. అదే విధంగా ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నాచా రంలోని చెప్పుల దుకాణం, హుజుర్‌నగర్‌లో నాయీ బ్రహ్మణుడి షాప్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా కాంగ్రెస్‌ను ఎప్పుడు పాతర పెడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరిందని, మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యన్నారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో' అని కేసీఆర్ ఏ విధంగా తెలంగాణ తెచ్చారో గుర్తు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్‌కు వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలన్నారు. విడిపోతే చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాలని కోరారు. లేకపోతే అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని, నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజైతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని చెబుతున్నారట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఆయన చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న బిజెపి నాయకులు

## భారత రాజ్యాంగం ఎంతో గొప్పది

### కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్

కొత్తకోట, నవంబర్ 26(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్, బిజెపి నాయకులు కొమ్ము భరత్ భూషణ్ అన్నారు. మంగళవారం 10 వ భారత రాజ్యాంగ దినోచ్చవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తకోట మున్సిపల్ కార్యాలయం ముంగిట,మున్సిపల్ దినసరి కార్మికుల , పర్మనెంట్ సిబ్బంది తో కలసి భారతీయ జనతా పార్టీ పట్టణ నాయకులు 10 వ భారత రాజ్యాంగ దినోచ్చవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగం, భారత పార్లమెంట్ అంగీకరించి నప్పటికీ, ఆ దినాన్ని కాంగ్రెస్ మరుగున పడవే యడం జరిగిందని, 2014 లో అధికారం లోకి వచ్చిన నరేంద్రమోడీ భారత ప్రధాని 2015 నవంబర్ 26 నుండి మరుగున పడిన ఈ దినాన్ని పార్ల మెంట్ సాక్షిగా అమలు లోకి తేవడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు 10 సం: రాలుగా దేశవ్యాప్తంగా నవంబర్ - 26 ను భారత రాజ్యాంగ దినొచ్చవ దినంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బిజేపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి, పబ్బా నరేందర్ గౌడ్,ఆర్మీ బాలస్వామి,అవుల రాఘవేందర్ గౌడ్,మున్సిపల్ కార్మిక అధ్యక్షులు కృపయ్య, వెంకటయ్య,శివన్న మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం కుల గణన

మొదటి పేజీ తరువాయి...

కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడిరది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడిరది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడిరచారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

## ఈ నెల 29 దీక్ష దివాస్

### కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం: మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్ నగర్, నవంబర్ 26(ప్రభాత ఉదయం)తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని ముద్ర వేసిన మహానాయకులు కేసీఆర్ అని దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్న హక సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి , మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ , దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,దీక్ష దివాస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ,మాజీ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చెర్మన్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... 2009 నవంబర్ 29 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దామన్నారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చెర్మన్లు,మహబూబ్ నగర్, దేవరకద్ర,జడ్చర్ల మూడు నియోజకవర్గాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు





ఎమ్మెల్యే రోహిత్‌ను సన్మానిస్తున్న నాయకులు

## హవేలిఘణాపురంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ పర్యటన

మెదక్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) మెదక్ శాసనసభ్యులు మంగళవారం హవేలిఘణాపురంలో పర్యటించారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ జక్కన్నపేట గ్రామంలోని ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని సన్మానిస్తున్న చర్లపల్లి కాలనీ సమాఖ్య ప్రతినిధులు

## కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ కార్యవర్గం అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఉపాధ్యక్షులు సత్తిరెడ్డి, గంప కృష్ణ, శ్రీనివాస్ నాయక్, కట్కూరి బుచ్చిరెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్, సారా వినోద్ ముదిరాజ్, యావపురం రవి, సింగిరెడ్డి నరసింహారెడ్డి, బివి నరసింహారెడ్డి, ఎల్లు యాదిరెడ్డి, తిరుమల కృష్ణ గౌడ్,బూరుగు నరసింహ, బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, షాబాద్ దామోదర్ రెడ్డి, ఉల్లెంగుల శివలింగం, శ్రీశైలం, నరసింహ వంశరాజ్, లంక దాసరి సుధాకర్,వెంటేష్, ఈగ తేజ, కొమ్ము రమేష్, కొమ్ము సురేష్, జైపాల్ రెడ్డి రాళ్ల బండి శ్రీనివాస్ వీరబ్రహ్మం చల్మారెడ్డి నరసింహారావు రాజిరెడ్డి ఉప్పలయ్య, ప్రసాదరెడ్డి తదితరులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాలు కప్పి అభినందించారు.

## కేంద్రమంత్రులను కలిసిన సీఎం బృందం

మొదటి పేజీ తరువాయి...

కలసి మంగళవారం సాయంత్రం రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును వేర్వేరుగా కలిశారు. హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ఈ సందర్భంగా రక్షణమంత్రిని కోరారు. మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూ ఘాట్ ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని రాజ్‌నాథ్‌సింగ్‌కి సీఎం తెలిపారు. బాపూ ఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, మెడిటేషన్ విలేజ్, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని రాజ్‌నాథ్‌సింగ్‌ను విజ్ఞప్తి చేశారు.

### పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి.. ప్రజలకు రవాణా వసతుల మెరుగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన ఎన్‌వోసీ రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ నుంచి పొందిందని సీఎం తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

వెంకట రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సి.ఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ఇన్చార్జి మంత్రులు, ఇన్చార్జి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నివేదికను ప్రతిరోజు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలి. సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గిట్టుబాటుధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

## బీసీల అభ్యున్నతికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 26(ప్రభాత ఉదయం) బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ కులాల నాయకులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశమయ్యారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భముగా ఏర్పాటు చేసిన బి.సి.సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ రోజు బి.సి ల పక్షాన మాట్లాడడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బి.సి కులగణన విధి విధానాలను 2001వ సంవత్సరం జరిపిన జనగణన , సుప్రీం కోర్టు మార్గదర్శకాలను ఆధారంగా బి.సి ల రిజర్వేషన్ యాభై శాతానికి మించరాదని గెజిట్ లో పొందుపరచిన అంశాన్ని సమావేశం దృష్టికి తెచ్చారు..ప్రభుత్వానికి బి.సి. ల సంక్షేమం పై చిత్తశుద్ధి ఉంటే డెబ్బై శాతం ఉన్న బీసీలకు యాభై శాతం రిజర్వేషన్ పరిమితం ఎందుకు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీని పై పునరసమీక్షించాలని అన్నారు. తాను కూడా ఎంతోమంది మేధావులతో చర్చలు జరిపి పలు అంశాల పై సంపూర్ణ అవగాహనతో ఈ సమావేశం ఏర్పాటు చేశానని.బి.సి.కులగణన సర్వేను ప్లానింగ్ కమిషన్ ద్వారా నిర్వహించడంతో రాజకీయ పరమైన సమస్యలు తలెత్తుతాయని, ప్రత్యేక విభాగంతో కులగనన చేయించాలని,లేకపోతే చాలా వరకు రాజకీయ ప్రాతినిధ్యం లేని కొన్ని బి.సి కులాలకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికే చాలా బి.సి కులాలను గుర్తించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో ద్వారా కూడా కులగణన నిర్వహించాలని ఎమ్మెల్యే అన్నారు, కేంద్ర ప్రభుత్వంలో కూడా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, అన్ని బి.సి.కులాలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని. బి.సి. ల చైతన్యమే లక్ష్యంగా కులాలకతీతంగా పోరాటం చేస్తానని, ఈ విషయం పై బి.సి గొంతుకను శాసనసభ ద్వారా ప్రభుత్వానికి వినిపించడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాస్తానని అన్నారు. అన్ని కుల సంఘాలు వారి అభిప్రాయం తెలుపుతూ వారి సమస్యలను తెలియజేస్తూ వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు. కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క రెడ్డి నాయకుడు బి. సి.లను అనచివేసేందుకు రాజకీయ కుట్ర చేస్తున్న సమయంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో మరో రెడ్డి బి.సి.ల పక్షాన పోరాటం చేస్తున్నాడంటూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఎంతోమంది ఎమ్మెల్యేలను చూసిన ఈ మల్కాజిగిరి గడ్డ మీద బి.సి.ల పక్షాన నిలిచిన ఏకైక నాయకుడు మన రాజన్న అని అన్నారు. అంతే కాకుండా మల్కాజిగిరి బి.సి.కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి పై పాట పాడి తన అభిమానం చాటుకున్నాడు.ఈ కార్యక్రమంలో కుల సంఘాల రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్, అన్ని రాజకీయ పార్టీల బి.సి నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# మూసీలోకి రసాయన వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న కెమికల్ మాఫియా



పైప్ లైన్ ద్వారా కెమికల్ వ్యర్థాలను మూసిలోకి వదలడానికి ఏర్పాటు చేసుకున్న స్థావరం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి




పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్యాంకర్

బుద్వేల్, నవంబరు26(ప్రభాత ఉదయం): మూసీ లోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న ముఠా ను సోమవారం అర్ధరాత్రి స్థానికులు పట్టుకుని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు. లంగర్ హౌజ్ బాపూఘాట్ బ్రిడ్జి సమీపంలో హైదర్ గూడ మూసీ వద్ద, ఈసా, మూసీ సంగమం ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండ కెమికల్ డంపింగ్ దందా చేస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న హైడ్రో క్లోరిక్ యాసిడ్ ఉన్న ట్యాంకర్ (ఏపీ28 టీడీ-4699)ను పరీక్షల నిమిత్తం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థలం లీజుకు తీసుకుని నడుపుతున్న అలీ శేఖర్ తో పాటు ఆ స్థలాన్ని అద్దెకు తీసుకుని ట్యాంకర్ల ద్వారా కెమికల్ డం పింగ్ చేస్తున్న వెంకటేశ్ ను రాజేంద్రన్నగర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ సం ఘటనపై మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివా్రెడ్డి, వివిధ పారీల నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్యలతో పాటు రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ కె.క్యాస్ట్రో తహసీల్దార్ బి.రాములు సందర్శించి వివరాలను సేకరించారు.

**ఐదు సంవత్సరాలుగా గుట్టు చప్పుడు కాకుండ :**

బాపూఘాట్ బ్రిడ్జి ని ఆనుకుని హైదర్ గూడ మూసీ ని ఆనుకుని ఉన్న స్థలంలో ఉప్పర్ పల్లికి చెం దిన అలీ శేఖర్ అనే వ్యక్తి ఇసుక, కంకర మెటిరియల్ లు విక్రయిస్తున్నాడు. అతను వెంకటేశ్ అనే మరొకరికి స్థలం లీజు కు ఇవ్వడంతో ఆయన లారీల పార్కింగ్ పేరుతో కెమికల్ వ్యర్థాలను మూసీలోకి డంపింగ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎ

**మూసీలోకి పైపులైన్ వేసి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తు...**

హైదరూడ -బాపుఘాట్ సమీపంలో ఈసా, మూసీ సంగమం ప్రాంతంలో స్థలం లీజుకు తీసుకున్న వెంకటేశ్ 60 మీటర్ల దూరం కాలువ తీసి అందులోంచి మూసీనది లోకి పైప్ లైన్ వేసి కెమికల్ వ్యర్థాలను పంపిస్తున్నాడు. ఈ తంతు గత ఐదు సంవత్సరాలుగా సాగుతున్నట్లు తెలిసింది. షాద్ నగర్, కొత్తూరు. బాలానగర్ ప్రాంతాల నుంచి కెమికల్ వ్యర్థాలతో వస్తున్న ట్యాం కర్ తో ఒప్పందం కుదుర్చుకుని ఒక్కో ట్యాంకర్ నుంచి రూ.25వేల వరకు వసూలు చేస్తు కెమికల్ వ్యర్థాలను మూసీలోకి వదులుతున్నట్లు సమాచారం.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న స్థానిక నాయకులు

**ఘాటైన వాసనలు వస్తుండటం గమనించి**

బాపూఘాట్ ను ఆనుకుని ఉన్న దేవాలయంలో బస చేస్తున్న అయ్యప్ప స్వాములకు గత కొన్ని రోజులుగా రాత్రివేళలలో మూసీ లోంచి ఘాటైన వాసనలు వస్తున్నాయి. తెల్లవారు జామున లేచి స్నానాలు చేసే స్వాములు ఘాటైన వాసనల వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో ఏం జరుగుతుందో.. చూద్దామని సోమవారం రాత్రి మెళకువ ఉన్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయం లో కెమికల్ వ్యర్థాలతో వచ్చిన ట్యాంకర్ అలీ శేఖర్ ఇసుక డంపింగ్ కేంద్రం వద్ద ఆపి ఉండటం గమనించారు. ఆ సమయంలో ఘాటైన వాసనలు ఎక్కువ కావడంతో కొందరు స్వాములు అక్కడికి వెళ్లి చూసారు. ఆ సమయంలో మూసీ పైన మ్యాన్ హెూల్ చేసి పైపులైన్ గూండా కెమికల్ వ్యర్థాలను మూసీలోకి పంపిస్తున్నట్లు గమనించారు. వెంటనే స్థానికులకు సమాచారం ఇవ్వడమే కాకుండ 100 కు డయల్ చేయగా అత్తాపూర్ పెట్రోలింగ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్యాంకర్ డ్రైవర్ దేవదాసు ను పట్టుకున్నారు. కెమికల్ ట్యాంకర్లు ఎక్కడ ను లిచి తీసుకువచ్చావని అడుగగా షాద్ నగర్ నుంచి తీసుకువచ్చానని తెలిపాడు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు**

బాపుఘాట్ బ్రిడ్జి వద్ద హైదర్ గూడ మూసీ ప్రాంతంలో కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న ప్రాంతాన్ని మంగళవారం మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మూసీ నదిలోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న వారిని కఠినం గా శిక్షించాలన్నారు. మూసీ లోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న వారిని గుర్తించడంలో ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలన్నారు. కెమికల్ వ్యర్థాలను మూసీలోకి వదులుతున్నారంటే ప్రజల ప్రాణాలతో ఆడుకుం టున్నట్లే అని వాపోయారు.

**కేసులు నమోదు చేశాం : ఇన్స్పెక్టర్ కె. క్యాస్ట్రో :**

మూసీ నదిలోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న సంఘటనలో ఆ స్థలాన్ని లీజుకు తీసుకున్న వెంకటేశ్ తో పాటు ట్యాంకర్ డ్రైవర్ దేవదాసును అరెస్ట్ చేశాం. వారిపై కేసులు నమోదు చేశాం. కెమికల్ వ్యర్థాల పరీక్షల కోసం పీసీబీ అధికారులు ట్యాంకర్ ను తీసుకువెళ్లారు . కెమికల్ వ్యర్థాలను మూసీలోకి ఎప్పటి నుంచి వదులుతున్నారు.. ఎక్కడెక్కడి నుంచి తీసుకువస్తున్నారు.. అనే వివరాలను సేకరిస్తున్నాం.



# నేడు శివరాంపల్లి, కిస్మత్ పూర్, షాపూర్ లలో విద్యుత్ సరఫరాల అంతరాయం

రాజేంద్రనగర్, నవంబర్ (ప్రభాత ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ విద్యుత్ క్రీడల పరిధిలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన కేటీటీ కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరి దారి, గిరి దారి విస్తా, దర్గా కలిస్తాన్, ఎల్వి ప్రసాద్, కీర్తి విల్లాస్, నమః, మ్యాప్ హౌర్ కన్స్ట్రక్షన్, రాక్ చర్చ్ విద్యుత్ ఫిల్టర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓంనగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్-1,2, సి ఎల్ విల్లాస్, పూజ విల్లాస్, రాక్ చర్చ్, క్రితి విల్లాస్, కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన రాఘవేంద్ర కాలనీ కిస్మత్పూర్ శివ సాయి కాలనీ బాబమ్మ కాలనీ మైత్రి కాలనీ వినాయక నగర్, మారుతీ కాలనీ, ఎస్సీ బస్తి శ్రీకృష్ణ కాలనీ, బిల్లా గ్రీన్ ,ఆధ్యా విల్లాస్, ఓ ఎన్ ఎక్స్ విల్లాస్ ,గృహ శిపి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన టైమ్స్ స్కూల్, శ్రీనివాస ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, విద్యాపీఠం, భవాని కాలనీ, ఎస్ ఎం ఆర్, ఆనంద నగర్, కృష్ణానగర్ కాలనీ, లునిత విల్లాస్, సిరి ఎంక్లేవ్ రామకోటయ్య వెంచర్ వైష్ణవి బండ్లగూడ విలేజ్ శివాజీ యూత్ బిల్డింగ్ బృందావ కాలనీ ,బండ్లగూడ గ్రామపంచాయతీ, హెచ్ఎండిఏ అవుట్ సిరిమల్లె విహార్ పోచమ్మ టెంపుల్, డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్మీ నిర్మాన్, ట్రంప్ విల్ల, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రాంకీ విల్ల, ఖాదర్ ఎన్నారై, ప్రాంతాలలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

**శివరాం పల్లి లో...**

నేషనల్ పోలీస్ అకాడమీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాఘవేంద్ర కాలనీ విద్యుత్ ఫీడర్, శివరాంపల్లి విద్యుత్ ఫీడర్, బాబుల్ రెడ్డి నగర్ విద్యుత్ ఫీడర్, ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్, హసన్ నగర్, సాయిబాబా నగర్ ఫీడర్ పరిధిలలో గల ప్రాంతాలైన రాఘవేంద్ర కాలనీ, కింగ్స్ కాలనీ, ఎన్పీఏ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ప్రభుత్వ పాఠశాల, మోహన్ రెడ్డి నగర్, బాబుల్ రెడ్డి నగర్, బాబా నగర్, ఎన్టీఆర్ నగర్, హసన్ నగర్, శివరాంపల్లి, అరంఘర్, మార్కండేయ నగర్, ప్రశాంత్ కాలనీ, ప్రజా భవన్, శ్యామలా నగర్, సోలిటరీ స్కూల్ ప్రాంతం లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని జూకల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జూకల్, ఎర్రగుంట తండా, పిల్లోని గూడా, అచ్చంపేట విల్లాస్ ప్రాంతాలు లో విద్యుత్ సరఫరాలా అంతరాయం ఉంటుందని షాపూర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ రాజకుమార్

# భారత రాజ్యాంగ విలువలు భవిష్యత్ తరాలకు తెలియజేయాలి: సిఐ రఘు

రాజేంద్ర నగర్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ విలువలో భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని లంగర్ హౌస్ ఇన్ స్పెక్టర్ రఘు అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట ప్రభుత్వ పాఠశాలలో కామన్ ప్లాట్ ఫామ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి క్రాంతి వర్మ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రఘు ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా విద్యార్థులకు స్కేల్స్ పంపిణీ చేసి ప్రతిజ్ఞ చేయించాలి. ఈ సందర్భంగా సిఐ రఘు... మాట్లాడుతూ... 75 ఏళ్ల క్రితం ఇదే రోజున రాజ్యాంగం ఆమోదం పొందింది అని అన్నారు అలాగే సొల్కర్ రెడ్డి మాట్లాడుతూ ...ఇది మన పవిత్ర గ్రంథం ప్రజాస్వామ్య గణతంత్ర సూత్రాల ఆధారంగానే రాజ్యాంగ రూపకల్పన జరిగింది ప్రగతిశీల సూత్రాల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు క్రాంతి వర్మ మాట్లాడుతూ... రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాలి అని గుర్తు చేశారు రాజ్యాంగాన్ని సజీవంగా ఉంచడం దానిని పాలించే వ్యక్తులపై వ్యక్తులపై ఆధారపడి ఉంటుందని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కేఎస్ రెడ్డి,శ్రీనివాస్, శ్రీకాంత్,స్కూల్ హెచ్ ఎం , టీచర్లు, అంగన్వాడీ టీచర్ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# సహకార నిర్వహణ సంస్థలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ లోని సహకార నిర్వాహణ సంస్థ (ఐ సి ఎం) ఆవరణలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం పౌరుల బాధ్యతల పట్ల నిబద్ధతను పేర్కొంటూ రాజ్యాంగ దినోత్సవం వైభవంగా ఐసిఎం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజ్యాంగ విలువలు ప్రాతిపదికగా ఉద్యోగులు, పౌరులు, తమ బాధ్యతలను నిబద్దతో నిర్వహించాలని భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అందించిన సేవలను కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ అనేది, పౌరుల బాధ్యతలను గుర్తు చేస్తుందని, దేశం పట్ల సమాజం పట్ల వ్యక్తుల ఆలోచనలను ప్రభావితం చేస్తుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో కార్యదీక్షతో ముందుకు సాగాలని డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉద్యోగుల చేత భారత ప్రభుత్వం అందించిన మార్గదర్శకాల ప్రకారం భారత రాజ్యాంగం పట్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కన్నయ్య ఫ్యాకల్టీ మెంబర్, శిక్షణార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తున్న ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ యస్. ఎల్. ఎన్. టి. శ్రీనివాస్

# ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసిన వాహనాలు వేలం నేడు

రాజేంద్రనగర్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) అక్రమంగా గంజాయి తరలిస్తూ పట్టుబడిన వాహనాలను సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు వేలం వేస్తున్నారు. శంషాబాద్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్ అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ దేవేందర్ రావు తెలిపారు. ఈ వేలం పాటలో ద్విచక్ర, త్రిచక (ఆటోలు) వాహనాలు కలు ఈనెల 27న (బుదవారం ) మధ్యాహ్నం 12 గంటలకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి లో గల ఎక్సైజ్ సిఐ కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు వేలం పాటలు పాల్గొని వాహనాలు దక్కించుకోగలరు.



విద్యార్థులతో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

# ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడం సంతోషకరం


బుద్వేల్, నవంబరు 26 (ప్రభాత ఉదయం): ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు తాము తక్కువనే అం చనా వేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సమస్యలను ఎదుర్కొనే శక్తి ఉంటుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి రోనాల్డ్ రోస్ కుమార్తె, అతిరాయి రోస్ సహకారంతో రూ.60వేల తో కొనుగోలు చేసిన పుస్తకాలను మంగళవారం పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. చదువుకుంటున్న సమయంలోనే చిన్నారి అతిరాయి రోస్ ప్యాకెట్ మనీగా దాచుకున్న డబ్బుతో లైబ్రెరీకి కావాల్సిన పస్తకాలను కొని ఇచ్చి ఆదర్శంగా నిలవడం అభినందించదగ్గ విషయమన్నారు. పుస్తకం ఆలోచన విధానాన్నే మారుస్తుందన్నారు. మంచి పుస్తకం మనతో ఉంటే మన వ్యక్తిత్వం లో అనేక రకాల మార్పులు వస్తాయన్నారు. పాఠశాల కు అండగా ఉన్న నిర్మాణ్ సంస్థ సీఈఓ మయూర్ పట్నాల బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మంచి మనుసులుగా ఉండాలన్నారు. . నాకు ఇద్దరు అమ్మాయిలు- వారిని పొద్దునే బస్సు ఎక్కించాలి. తిరిగి తీసుకురావాలి. మీరు అలా కాదు. మీ పని మీరే చేసుకొని స్కూల్ కు వస్తారన్నారు. మీరు అన్ని విషయాలలో రాణిస్తారని, బాగా చదువుకున్నప్పుడు ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులతో పోటీ పడే అవకాశం ఉంటుందన్నారు. మన కటుంబ స్థితి గతులను మార్చాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. చదువ వదిని వెళితే చాలా ఇబ్బందులు పస్తాయన్నారు. చదువుకుంటునే అతితాయి పదశాలిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు నందించడం సంతోషకరం అన్నారు. పాఠశాలలో 536 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారని మీ పాఠశాలకు కావాల్సిన ఉపాధ్యాయులను ఇవడానికి ప్రయత్నిసా 1 నన్నారు. స్కూల్ చాలా బాగుందని, డిజిటల్ ల్యాబ్ కూడా ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బాగా న్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరం అని అదే సమయంలో అమ్మ నాన్నల మాట వినాలని చదివించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరం అని, అదే సమయంలో అమ్మనాన్నల మాట వినాలని సూచించారు. చెడగొట్టె స్నేహితులకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.రాములు, మండల విద్యాధికారి శంకర్ నాయక్, పాఠశాల ప్రధానోపద్యాయులు డి.రవి. ఉపాద్యాయులు రూసా, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రకాశ్ లింగం, ప్రకాశ్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, సాదత్ అలీ, మాధవి, రాజు, శ్రీధర్, రాములు, మహేశ్, బస్తీ పెద్దలు పాల్గొన్నారు.



అతిరాయి రోస్‌తో కలసి లైబ్రేరీని ప్రారంభిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

# ఈ పాప తల్లిదండ్రులు ఎవరో... ?

బుద్వేల్, నవంబరు26 ( ప్రభాత ఉదయం) హైదర్‌రీడ వద్ద మంగళవారం ఆడుకుంటు ఓ ఐదు సంవత్సరాల బాలిక తప్పిపోయింది. ఏడుస్తు ఉన్న ఆ పాపను రాజేంద్రనగర్ పోలీసులు స్టేషన్ కు తీసుకువచ్చి బిస్కట్, డ్రింక్స్ ఇచ్చి వివరాలు సేకరించారు. పేరు ఫాతిమా అని చెబుతు ంది. ఆ పాపకు సంబందించిన వారు ఎరవైన ఉంటే రాజేంద్రనగర్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.



ఫాతిమా

# మూడంతస్థుల భవనం పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి

బుద్వేల్, నవంబరు26(ప్రభాత ఉదయం) : పనిచేస్తున్న చోట మూడంతస్థుల మేడపైనుంచి పడి ఓ యువకుడు మరణించిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... నారాయణపేట్ జిల్లా దామరగిద్ద మండలం, కాన్ కూర్ గ్రామానికి చెందిన నర్సింహ్మా (33), సంతోష భార్యభర్తలు. బ్రతుకుదెరువు కోసం వారు రెండు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి బండ్లగూడ ఖాళీ మందిర్ సమీపంలో నివాసం ఉంటున్నారు. వారికి ఇద్దరు సం తానం శ్రీమాంత్(6), యశ్వంత్(4) ఉన్నారు. సోమవారం బవానీకాలనీలో రవీందర్ రెడ్డి నిర్మిసున్న ఇంటి వద్ద నర్సింహ్మా పనికి వచ్చాడు. మూడంతస్థుల పైన గోవా కడుతుండగా క్రింద పడి మరణించాడు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు నరసింహ




భారత రాజ్యాంగ 75 వసంతాలు జరుపుకుంటున్న దండోరా నాయకులు

# భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గుర్తింపు

## కొత్తకోటలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కొత్తకోట, నవంబర్ 26(ప్రభాత ఉదయం) ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మాదిగ దండోరా నాయకులు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భాజా భజంత్రీలతో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దండోరా నాయకులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు కోసం పొందుపరిచారని చెప్పారు. మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దండోరా పలువు రాజకీయ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నెంబర్ వన్‌గా నిలబెట్టాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాలు (డైమండ్ జూబ్లీ) ఫ్లయర్, లోగో లనీ మంత్రి తుమ్మల విడుదల

హైదరాబాద్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని దేశంలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రధానుల చేతుల మీదుగా 60 ఏళ్ల క్రితం ప్రారంభమైన విశ్వవిద్యాలయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. డిసెంబర్ లో జరగనున్న విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్స వాలు (డైమండ్ జూబ్లీ) ఫ్లయర్, లోగో లనీ మంత్రి ఈ ఉదయం సైఫాబాద్ లో ఉన్న విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, విశ్వవిద్యాలయ అధికారులు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. గతంలో విశ్వవిద్యాలయం సహా అనేక విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని తుమ్మల అన్నారు. చాలా ఏళ్ల తర్వాత వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి నియామకం జరిగిందని.. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విశ్వవిద్యాలయాన్ని గతం కంటే భిన్నంగా తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోనే మన రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉందనీ, అలాగే విశ్వవిద్యాలయాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లాలని తుమ్మల సూచించారు. డైమండ్ జూబ్లీ ఉత్సవాలని ఉపయోగించుకొని ఈ లక్ష్యాలని సాధించాలన్నారు. ముఖ్యమంత్రికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యత అంశం అని వివరించారు. అందుకే బడ్జెట్ లో వ్యవసాయానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ఈ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు విశ్వవిద్యాలయం భవిష్యత్తుని నిర్ణయించేలా ఉండాలన్నారు. 60 ఏళ్ల విజయాల గురించి సంతృప్తి చెందకుండా భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందించాలని సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి సలహాలు, ఆదేశాలు తీసుకొని ముందుకెళ్లాలన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా తోడుంటుందని అన్నారు. అదేవిధంగా ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సు ఉండనుందని.. 28 నుంచే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకి ఆచరణలో ఉపయోగపడేలా ఈ ప్రదర్శనలు ఉండాలన్నారు. చిన్నారెడ్డి కోదండ రెడ్డిలు నిరంతరము రైతులు వ్యవసాయ రంగాల గురించే మాట్లాడుతారని వారి సేవలను వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఏడాదిగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపడుతున్నదని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి అన్నారు. ఈ సమయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం డైమండ్ జూబ్లీ ఉత్సవాలు జరగడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఈ వేడుకల ద్వారా రాష్ట్ర వ్యవసాయరంగ భవిష్యత్ కి సంబంధించి వ్యవసాయ విశ్వవిద్యాలయం మంచి సందేశం ఇవ్వాలని ఆయన సూచించారు. 1971-78 ల మధ్య తాను రాజేంద్రనగర్ క్యాంపస్ లోనే వ్యవసాయ విశ్వవిద్యాన్ని అభ్యసించానని ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి తెలిపారు. ఉత్సాహవంతులైన ఉపకులపతి నేతృత్వంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని పునర్నిర్మించాలని సూచించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈమధ్య ప్రధాని విడుదల చేసిన వంగడాల్లో తెలంగాణవి లేకపోవడం ఆలోచించవలసిన విషయం అని చిన్నారెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1964 లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారని విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. 1964లో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి విశ్వవిద్యాలయాన్ని, 1966 లో పరిపాలన భవనాన్ని ప్రధాని ఇందిరా గాంధీ ప్రారంభించారన్నారు. ఇన్నేళ్ళ విశ్వవిద్యాలయ విజయాలు, సేవల్ని స్మరించుకుంటూ వజ్రోత్సవాలని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా లోగో, ఫ్లయర్ లని విడుదల చేశామన్నారు. వరి, మొక్కజొన్న పంటలు సహా విశ్వవిద్యాలయం అనేక విజయాలని సాధించింది అన్నారు. డిసెంబర్ 20, 21 తేదీల్లో ఉత్సవాల్ని నిర్వహించాలని నిర్ణయించామని భవిష్యత్తులో తేదీలు మారవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యుజిసి చైర్మన్, ఐ సి ఏ ఆర్ డి జి, ఇక్రిశాట్ డి జి ఇంకా అనేక మంది ప్రముఖులు, మాజీ ఉపకులపతులు, వ్యవసాయ మంత్రులని ఈ వేడుకలకు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. మహబూబ్ నగర్ వాసి, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసులు శెట్టి కూడా ఈ వేడుకలకు హాజరవుతారని అన్నారు. రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో వ్యవసాయ కళాశాలలను ప్రారంభించడానికి ముందే తమ ముందస్తు అనుమతి ఉండాలని ఐ సి ఏ ఆర్ ఈ మధ్య అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీ లకి లేఖ రాసిందని జానయ్య తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఈ విషయం గురించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ కళాశాల ప్రలోభాలకు గురికావద్దని ఉపకులపతి సూచించారు.



విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాలు (డైమండ్ జూబ్లీ) ఫ్లయర్, లోగోలనీ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల



విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల లోగో


కేటి దొడ్డి మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు

# రహదారులు బాగుంటేనే గ్రామాల అభివృద్ధి

### గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వనల్ల హన్మంతు

### సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజన హనుమంతు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం)ఎన్ఆర్ఇజీఎస్ నిధుల నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణానికి మంగళవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వనల్ల హన్మంతు భూమి పూజ నిర్వహించి, అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ మాట్లాడుతూ... గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో రూ.20లక్షల ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి కేటిదొడ్డి గ్రామంలో మేయిన్ రోడ్డు నుంచి గ్రామ పంచాయతీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణమోహన్, ప్రత్యేక అధికారి లక్ష్మీ నారాయణ, డి.ఇ లక్ష్మన్న, పంచాయతీ కార్యదర్శి సత్యన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉరుకుందు, యుగేందర్ గౌడ్, టీచర్ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోటలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కొత్తకోట, నవంబర్ 26(ప్రభాత ఉదయం) కొత్తకోట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తకోటలో మంగళవారం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నాయకులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం కొత్తకోట మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జేజి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోయజ్, కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , వనపర్తి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వామన్ గౌడు, కొత్తకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషణ్, జె డేవిడ్ రాజ్ ,బి నీక్సన్,గాడిలా ప్రశాంత్,బాలస్వామి, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము క్రాంతి కుమార్, ముజీబ్, కొమ్ము సుజ్ఞానం,ఎన్ రమేష్( సాగ్రమాట్) , జె ఆర్ కుమార్, జె కె ప్రసాద్, వినోద్ కుమార్, రబ్బి, పద్మ నెహ్రు, శ్రీనివాసులు,పద్మ కుమార్, కళ్యాణ్, టోనీ, చరణ్, తదితరులు రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.



భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న అంబేద్కర్ సంఘ నాయకులు

# మహిళా కబడ్డీ క్రీడాకారులకు ప్రోత్సాహం

### జిల్లా మహిళా కబడ్డీ అసోసియేషన్ చైర్మెన్ డి కె స్నిగ్ధ రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా కబడ్డీ ఎంపిక ప్రక్రియ ఈ నెల 28 వ తేదీన ఉదయం 10:00 గంటలకు ఇండోర్ స్టేడియం నందు నిర్వహిస్తున్నారు.. ఆసక్తి గల మహిళా క్రీడాకారులు బరువు 75 కేజీలోపు ఉండాలని అన్నారు. ఇక్కడ ఎంపికైన మహిళా కబడ్డీ క్రీడాకారులు వచ్చే నేల 7 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాలో పాల్గొనవలసి ఉంటుందని జిల్లా మహిళా కబడ్డీ అసోసియేషన్ చైర్మెన్ డి కె స్నిగ్ధ రెడ్డి, కన్వీనర్ అబ్రహం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల ప్రతి మహిళా క్రీడాకారులు ఆధార్ కార్డ్ తో హాజరుకావాలని కోరారు.


దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతంపై సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కర్నె ప్రభాకర్

# ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి

### మాజీ ఎమ్మెల్సీ,దీక్ష దివాస్ జిల్లా ఇంచార్జ్ కర్నె ప్రభాకర్

### దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం పై సన్నాహక సమావేశం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం)తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సందర్భంగా ఈ నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివస్ కార్యక్రమం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, దీక్ష దివాస్ జిల్లా ఇంచార్జ్ కర్నె ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమాల్లో భాగంగా గద్వాల్ జిల్లా పార్టీ కార్యాలయంలో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తో పాటు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ... 2009న నవంబర్ 29న తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న గద్వాల జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, డాక్టర్ కురవ విజయ్ కుమార్, జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు, పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, అంగడి బస్వరాజు,మోనేష్,ఆతికూర్ రెహ్మాన్, ఆర్.కిషోర్,రవి ప్రకాష్ గౌడ్,గుమ్మ గోవర్ధన్,దుబాన్న, సంకాపురం రాముడు, కురవ ప్రేమలత పల్లయ్య,శేఖర్ నాయుడు,తిరుమలేష్, వెంకటేష్, ఎస్.రాము,అన్ని మండలలాల నుండి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


హాస్టల్లో విద్యార్థులను వసతులపై అడిగి తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

# వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి

### మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లువసతి గృహాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం)వసతి గృహాలలో పారిశుద్ధ్యంతో పాటు వంట గది, స్టోర్ రూమ్ ల నిర్వహణ బాగుండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గద్వాల మండలంలోని పుటాన్ పల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆయన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వసతి గృహాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారికి మంచి ఆహారం, మెరుగైన ఆరోగ్యం, విద్య సౌకర్యం కల్పించేందుకు వసతి గృహాలలో మంచి సదుపాయాలు కల్పించాలన్నారు. వారి మానసిక అభివృద్ధికి డైట్, కాస్మోటిక్ చార్జీలను గతం కన్నా 40 శాతం ఎక్కువ పెంచడం జరిగింది తెలిపారు. వసతి గృహాల నిర్వాహకులు వారి పట్ల నిర్లక్ష్యం వహించకుండా మంచి భోజనంతో పాటు పరిసరాలను ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ తరగతి నుండి 7 తరగతి వరకు డైట్ ఛార్జీలు నెలకు రూ.950 నుండి రూ.1,330 కి పెంచడం జరిగిందని, 8 నుండి 10 తరగతీ వరకు నెలకు రూ.1,100 నుండి రూ.1,540కి పెరిగాయన్నారు. అలాగే ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి విద్యార్థులకుహనెలకు రూ.1,500 నుండి రూ.2,100 కి పెంచడం జరిగిందని తెలిపారు. అదనంగా విద్యార్థులు సరైన వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూసేందుకు కాస్మెటిక్ ఛార్జీలను కూడా గణనీయంగా పెంచబడ్డాయన్నారు.




# అన్ని మత గ్రంథాలకన్న రాజ్యాంగం గొప్పది

### సీనియర్ సివిల్ జడ్జి ఘంటా కవిత దేవి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం)భారత రాజ్యాంగ దినోత్సవం, సంవిధాన దివాస్, జాతీయ న్యాయ దినోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం గద్వాలలోని నదీఅగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి గంట కవితదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజంలోని మనిషి ఎంచుకున్న అన్ని మతగ్రంథాల కన్న రాజ్యాంగ గ్రంథం గొప్పదని, అటువంటి రాజ్యాంగం ద్వారా మన హక్కులను మనం పొందవచ్చని తెలిపారు. తులసి వనంలో తులసి మొక్కల పెరగాలని క్రమశిక్షణతో మెలగలన్నారు. ముఖ్యంగా స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలని తెలిపారు. సభా అధ్యక్షులు ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో ఉండాలని విద్యార్థులు జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేందర్ , డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాసులు, కళాశాల సీనియర్ అధ్యాపకులు అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా గోపీనాథ్ రాథోడ్, డా మహేందర్, గణేష్, మహమ్మద్ రఫీ, నరేష్, నవీన్ గౌడ్, ఘట్టయ, ఆంజనేయులు, లక్ష్మయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాం

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం) గ్రామాలలో స్వయం ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు , రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామాలు రాజ్యాంగానికి పునాది ఒంటివని, మన దేశ అభివృద్ధికి మూలాధారమని అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రతి గ్రామంలో గ్రామ సభలను నిర్వహించి గత ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన పనులను, పథకాలను, సాధించిన విజయాలను ఈ గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రైతులు, ప్రజల అభివృద్ధి కోసం ఏ పని ఉపయోగకరమో దాన్ని గుర్తించి, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేస్తాయని తెలిపారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పని చేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం వర్మీ కాంపోస్టు గుంటలు, అజోలా గుంటలు, పొలం బాటలు, పశువుల కొట్టాలు, ఇంకుడు గుంటలు వంటి అనేక ఉపయోగకరమైన అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే రోజులలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితిని తగ్గించి, గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి,అమలు చేయడానికి పనిచేస్తామని అన్నారు. అంతకు ముందు మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పశువుల కొట్టం ప్రారంభించి, తరువాత ఎం.పి.డి.ఓ కార్యాలయ ఆవరణంలో వర్మీ కాంపోస్టు గుంటను ప్రారంభించారు. వన మహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, డిపిఓ శ్యామ్ సుందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎం.పి.డి.ఓ అజర్ మొహిముద్దీన్, పంచాయతీరాజ్ ఈ.ఈ దామోదర్ రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఇటిక్యాల మండల కార్యాలయంలో మొక్కలు నాటుతున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన


కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభను ప్రారంభిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.